కలకానిది.. విలువైనది.. బ్రతుకు కన్నీటి ధారలలోనే బలిచేయకు ||2||

గాలివీచి పూవుల తీగ నేలవాలిపోగా.. ||2||

జాలి వీడి అటులే దాని వదిలివైతువా.... ఓ...

చేరదీసి నీరు పోసి చిగురించనీయవా || కలకానిది ||

అలుముకున్న చీకటిలోనే అలమటించనేలా.. ||2||

కలతలకే లొంగిపోయి కలువరించనేలా ...ఓ...

సాహసమను జ్యోతిని చేకొని సాగిపో || కలకానిది ||

అగాధమౌ జలనిధిలోన ఆణిముత్యమున్నటులే.. శోకాల మరుగున దాగి సుఖమున్నదిలే.. ||2||

ఏది తనంత తానై నీ దరికి రాదు శోధించి సాగించాలి అదియే ధీరగుణం || కలకానిది ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy